# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 06 అక్టోబర్ 2023


## వైవీయూ బిఇడి, ఎంఇడి సెమిస్టర్ ఫలితాలు విడుదల

వైవీయూ అక్టోబర్ 5, ప్రభాతవార్త



యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ బి-ఈడి, ఎం-ఈడి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి తో కలసి తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ బీ-ఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలకు 2,203 మంది హాజరు కాగా 1,959 మంది ఉత్తీర్ణులయ్యారని , 88.92 శాతం ఫలితాలు వచ్చాయని వివరించారు అలానే ఎం ఈ డి ఒకటి ,నాలుగు సెమిస్టర్ ల పరీక్షలకు 149 మంది హాజరు కాగా 137 మంది ఉత్తీర్ణత సాధించి 91.95 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా షైనీ రంగ

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త



ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం కడప జిల్లా పరిషత్ సభాభవనం నందు ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అధ్యక్ష తన ఏర్పాటు చేసిన సన్మాన సభలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా స్థానిక గీతాంజలి హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్‌గా అవార్డును అందుకున్నారు. 18 సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తూ కొన్ని వేలమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. షైనీరంగ ఎంపిక పట్ల తోటి ఉపాధ్యాయులు, మిత్రులు ,బంధువులు హర్షా తిరేకాలు వ్యక్తం చేశారు. ఇలాంటి స్థాయి కలిగిన ఎంతోమంది ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేస్తూ, బోధనను అందిస్తున్నారని, అందులో ఒకరికి "జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు" రావడం ప్రశంసనీయమని కర స్పాండెంట్ శివరామి రెడ్డి కొనియాడారు.

## భార్య, పిల్లలను తుపాకీతో కాల్చి చంపి... ఆపై

# ఆత్మహత్య చేసుకున్న హెడ్‌కానిస్టేబుల్



భార్య మాధవితో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు (ఫైల్)

కడప క్రైం, అక్టోబరు 5, ప్రభాతవార్త

వివాహేతర సంబంధం, ఆర్థికపరమైన ఇబ్బందులు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలుకడప నగరంలోని ఓ హెడ్ కానిస్టేబుల్ కుటుంబాన్ని బలి తీసుకున్నాయి. రెండో భార్యకు ఆస్తి చెందాలనే కారణంతో అగ్రిమెంట్లు, డాక్యుమెంట్లు రాయిం చిన హెడ్‌కానిస్టేబుల్ తన మొదటి భార్య, ఇరువురు పిల్లలను బుధవారం అర్ధరాత్రి తుపాకీతో కాల్చి చంపాడు. ఆపై తాను అదే తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం సంచలనం కలిగించింది. రెండో భార్య ఒత్తిళ్ల కారణంగానే కానిస్టేబుల్ ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కడప నగరంలో సంచలనం రేకెత్తించిన ఈ హృదయ విదారక హత్యలు, ఆత్మహత్యల పరంపరకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

కడప జిల్లా పులివెందుల ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు 1993లో కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో విధుల్లో చేరాడు. కడప జిల్లాలోని సిద్దవటం, చిన్నచౌకు, టుటౌన్‌లో పనిచేశారు. రెండు సంవత్సరాలుగా టుటౌన్‌లో హెడ్ కానిస్టేబుల్ (రైటర్‌గా) పని చేస్తున్నాడు. కడపలోని స్థానిక కోఆపరేటీవ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య మాధవి, కుమార్తెలు లిఖిన్య, అభిఘ్న ఉన్నారు. పెద్దకుమార్తె తిరుపతిలో మెడిసిన్ చదువు తుండగా 2వ కుమార్తె స్థానికంగా ఓ స్కూల్లో పదో తరగతి చదువుతోంది. అయితే వెంకటేశ్వర్లు భార్యకు తెలియకుండా స్థానిక రాజారెడ్డివీధిలో రమాదేవి అనే మహిళను 2వ వివాహం చేసుకున్నట్లు సమాచారం. బుధవారం రాత్రి 10.30 గంటల సమయంలో విధులు నిర్వహించుకొని ఇంటికి వచ్చాడు. తిరిగి 12 గంటల ప్రాంతంలో పోలీసుస్టేషన్‌కు వెళ్లి సర్వీసు రివాల్వర్ తీసుకొని ఇల్లు చేరాడు. పోలీసు స్టేషన్‌లో తుపాకులు, ఇతర ఆయుధాలకు కస్టోడియన్‌గా ఉండడంతో ఆయన దగ్గరే ఆ గదికి చెందిన తాళాలు పెట్టుకునేవాడు. ఆ కారణంచేతనే నేరుగా ఆయుధాల గదిలోకి వెళ్లి తుపాకీ తీసుకొని అర్ధరాత్రి ఇల్లు చేరుకున్న వెంకటేశ్వర్లు ఆ సమయంలో నిద్రమత్తు లో ఉన్న భార్య మాధవి, ఇద్దరు కుమార్తెలను తుపాకీతో నుదుటి పై మూడు రౌండ్లు కాల్చి చంపినట్లు తెలు స్తోంది. అనంతరం తాను కూడా పాయింట్ బ్లాక్‌లో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఉదయం పని మనిషి ఇంటికి వెళ్లి చూడగా వారు విగతజీవులుగా కనిపించారు. దీంతో ఆమె పోలీసులకు తెలిపింది. కడప డీఎస్పీ షరీఫ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌కు సమాచార మందించారు. ఘటనా స్థలం వద్ద డిఎస్‌పి తుపాకీతో పాటు పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. 2 బుల్లెట్లు కూడా సీజ్ చేశారు. నాలుగు రౌండ్లు కాల్పులు జరిగినట్లు డీఎస్పీ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల కారణంగా ఆర్థికంగా నష్టపోయినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు రెండవ భార్య రమాదేవి తనకు పరిచయం ఉన్న వారితో రూ.20 లక్షల మేరకు వెంకటేశ్వర్లుకు అప్పులు ఇప్పించినట్లు సమాచారం. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిల్లు, రమాదేవి ఒత్తిళ్ల వల్ల వెంకటేశ్వర్లు ఈ అఘాయిత్యానికి వచ్చినట్లు పోలీసులు ఓ నిర్ధారణకు వచ్చారు. మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.



వెంకటేశ్వర్లు భార్య, పిల్లల మృతదేహాలు



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

### అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం – ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య, పిల్లలను హతమార్చి తాను కూడా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. ఘటనా స్థలంలో లభించిన సర్వీసు తుపాకీతో పాటు ఇంట్లోని కొన్ని డాక్యుమెంట్లు, కేసులకు సంబం ధించిన కీలక ఆధారాలు సేకరించినట్లు ఎస్పీ తెలిపారు. వెంక టేశ్వర్లు 2వ భార్యగా భావిస్తున్న రమాదేవి, ఆమె కుమారున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

### హత్య, ఆత్మహత్యలపై ఎన్నో అనుమానాలు

హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య పిల్లలను చంపి ఆపై తాను కూడా కాల్చుకొని చనిపోయిన ఘటనకు సంబంధించి పలు అనుమానాలు ఉన్నాయి. సంఘటనా స్థలంలో దొరికిన ఆధా రాలు పరిశీలిస్తే వెంకటేశ్వర్లు రాసిన డాక్యుమెంట్లలో తన భార్య, పిల్లలు చనిపోయారని, వారి మరణానంతరం తమకు సంబంధించిన బ్యాంకు ఖాతాలో డబ్బులు, ఇతర ఆస్తులు, ఉద్యోగ రీత్యా తనకు రావల్సిన అన్ని బెనిఫిట్స్ తన 2వ భార్య రమా దేవికి చెందేలా చూడాలని ఎస్పీకి రాసిన లేఖలో ఉండడం చర్చనీయాంశమైంది. ఒత్తిడితో భార్య పిల్లల ను హత్య చేసిన వెంకటేశ్వర్లు డాక్యు మెంట్‌లో అంత స్పష్టంగా లావాదేవీలు, బ్యాంకు ఖాతాల డబ్బును 2వ భార్యకు చెందేలా ఎలా రాస్తారన్న ప్రశ్నలు తలెత్తు తున్నాయి? తన మరణానంతరం బెని ఫిట్స్ 2వ భార్య రమాదేవికి, తన ఉద్యో గం 2వ భార్య కుమారుడు నాగలోకేశ్వర్ రెడ్డికి వచ్చేలా చూడాలని ఎస్పీకి విన్నవిం చడం పట్ల అనుమానాలకు మరింత బలా న్ని చేకూరుస్తోందని పలువురు భావిస్తు న్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని పలువురు ఘటనా స్థలంలో పేర్కొనడం చర్చనీయాంశం. లోతైన దర్యాప్తులో వాస్తవాలు వెల్లడి కావాల్సి ఉంది.

### వెంకటేశ్వర్లు తన ఆస్తులను రమాదేవికి రాయించారు : డీఎస్పీ షరీఫ్

సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు డాక్యుమెంట్లు, స్టాంప్ పేపర్లు పరిశీలిస్తే రాజారెడ్డివీధిలోని రమాదేవికి రూ.10 స్టాంప్ పేపరుతో ఉన్న ఈ ఏడాది జూన్ 26 కొనుగోలు చేసి భద్రపరచుకున్నట్లు తేలిందన్నారు. ఆ స్టాంప్ పేపర్‌లో వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీకి లేఖ రాశారు. అందులో తన భార్య, పిల్లల మరణానంతరం ఉద్యోగ రీత్యా రావాల్సి న బెనిఫిట్స్ అన్నీ తన రెండవ భార్య రమాదేవికి చెందాలని పొందు పరిచాడు. మరో డాక్యుమెంట్‌లో ఎస్‌బీఐ మేనేజర్ పేరుతో లేఖ రాశారు. బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బు మొత్తం 2వ భార్య రమాదేవికి చెందాలని డాక్యుమెంట్లో రాశారు. తాను, తన మొదటి భార్య, పిల్లల మరణించినందున తదుపరి లావాదేవీలన్నీ కూడా రమాదేవి ఖాతాలోకి మళ్లించాలని విజ్ఞప్తి చేసినట్లు డీఎస్పీ తెలిపారు. 2023 జూన్ 26న పులివెందుల మండలం ఉలిమెల్ల గ్రామంలోని పులివెందుల మండలం ఉలిమెల్ల గ్రామంలో రూ. 20 లక్షల విలువ చేసే తన సొంత పొలంలోని భూమిని రమాదేవికి విక్రయించినట్లు రూ.10 స్టాంప్‌పై రాయించినట్లు డాక్యుమెంటు లో పేర్కొన్నారు. అయితే అదే రోజు కొనుగోలు చేసిన మరో రెండు రూ.10ల స్టాంప్ పేపర్లపైన భార్య, బిడ్డలను చంపిన తరువాత తన బెనిఫిట్స్ అన్నీ రెండవ భార్యకు చెందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొనడం పలు అనుమానాలకు తావి స్తోంది. రెండవ భార్య ఒత్తిళ్లతోనే ఈ దారుణ పరిస్థితికి వెంకటేశ్వర్లు ఒడిగట్టి ఉంటారని డీఎస్పీ తెలిపారు. రెండవ భార్య ఉన్నట్లు తమకు తెలియదని ఘటనా స్థలంలో బంధువులు తెలిపినట్లు డీఎస్పీ తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, మేయర్ సురేష్‌బాబు

### హెడ్ కానిస్టేబుల్ కుటుంబం మరణం బాధాకరం : ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు

స్థానిక టుటౌన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసు కోవడం బాధాకరమని ఉప ముఖ్య మంత్రి ఎస్‌బీ అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు అన్నారు. వెంకటేశ్వర్లు తమకు సుపరిచి తులని సౌమ్యంగా ఉంటూ విధులు నిర్వర్తించేవాడని ఇంత ఘోరమైన ఘటనకు పాల్పడడం బాధాకరమన్నారు. తాను జడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో వెంకటేశ్వర్లు తనకు గన్‌మెన్ గా ఉన్నట్లు మేయర్ సురేష్‌బాబు గుర్తు చేశారు.



వెంకటేశ్వర్లు ఉపయోగించిన పిస్టల్



పోలీసులు స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు




తన పరిస్థితిని వివరిస్తూ పోలీసులకు రాసిన డాక్యుమెంట్ పేపర్లు

# ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు

## జగన్ బెయిల్‌పై - చంద్రబాబు జైలులో

## పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఎద్దేవా




మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. గురువారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బెయిల్‌పై అధికారం చెల్లాయిస్తున్నారని, ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలులో ఉంటూ బెయిల్‌కోసం ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. వీరి ఇద్దరి నిర్వాహకం వల్ల రాష్ట్ర అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదన్నరేళ్ళ అవుతున్నా రాష్ట్రానికి జరిగింది శూన్యం అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలు, కులాల మధ్య, జాతుల మధ్య వైశిమ్యాలు పెంచిందే తప్పా అభివృద్ధిలో ఎలాంటి చొరవ చూపలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పాలిస్తున్నా యన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తొందన్నారు. ఇందులో భాగంగానే మదనపల్లెలో ర్యాలీ, బహిరంగసభ నిర్వహించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడం జరుగు తుందన్నారు. ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుం దన్నారు. అనంతరం రాష్ట్ర మీడియా ఛైర్మెన్ తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాజధాని నిర్ణయంలో కూడా ముఖ్యమంత్రి రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బెంగుళూరు-కడప రైల్వే మార్గాన్ని మం జూరు చేస్తే జగన్ దాన్ని రద్దు చేసి వేరేమార్గానికి మళ్ళించడం ఎంతవరకు సబబు అన్నారు. సాగునీటి ప్రాజెక్టు విషయంలో కూడా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. తోకపార్టీకిగా ఉంటున్న జనసేన పార్టీ కూడా టిడిపి, బిజెపికి కొమ్ము కాస్తొందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతం, ఎస్‌సిసెల్ అధ్యక్షులు సాకేశంకర్, రాష్ట్ర ఎస్ఎస్‌విఐ ప్రెసిడెంట్ అమృత్‌తేజ, షేక్ అల్లాభక్షు, కన్వీనర్లు షేక్ అల్లాభక్షు, ఎంఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రాయదవ్, లీలాశ్రీనివాస్, రెడ్డిసాహెబ్, వై.సురేంద్రరెడ్డి, వేల్పుల శ్రీధర్, మీనాకుమారి, చలపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బెంగుళూరు బస్టాండు ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి పట్టణంలో ర్యాలీనిర్వహించారు. మిషన్‌కాంపౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

# సంక్షేమాభివృద్ధిలో సీఎం జగన్ సరికొత్త అడుగులు

**వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

రామాపురం, అక్టోబరు 5, ప్రభాతవార్త:



సంక్షేమాభివృద్ధిలో సీఎం జగన్ సరికొత్త అడుగులు వేస్తున్నారని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాపురం మండలంలోని రాచపల్లె గ్రామంలోని మంగల పల్లె, చౌటంకి హరిజనవాడ, చిన్న కొండావాండ్లపల్లె, కొలిమి వాండ్లపల్లె, నడింపల్లె, రాచ పల్లె, కొమ్మూరివాండ్లపల్లె, ఎగువకొవ్వూరి వాండ్లపల్లె, దిగువ కొవ్వూరివాండ్లపల్లె, బాలిరెడ్డిగారిపల్లె, బీదవాండ్లపల్లె, బీదవాండ్లపల్లె హరిజన వాడలలో శ్రీకాంత్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం నుంచి ఎంత మేరకు లబ్ధి చేకూరిందన్న విషయాలను వివరించారు. జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించి అభివృద్ధి సంక్షేమం మరింత జరిగేలా ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకట రమణ, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ ద్వారక నాథ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, పెద్దిరెడ్డి, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, శివయ్య, సుబ్బయ్య, ఆయూబ్‌ఖాన్, ఆంజనేయులు, రామాంజనేయులు, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి యోగాంజులు రెడ్డి, చలమారెడ్డి, నాగేంద్రరెడ్డి, స్థానిక నాయకులు వెంకటేశ్వరరెడ్డి, వెంకటరామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, గణేష్ కుమార్ రెడ్డి, లోకేష్, హరి, నాగార్జున, ఖాదర్‌వలీ, రామాంజులు, నాగబసిరెడ్డి, సత్తార్‌ఖాన్, రాజేంద్ర, కరీంబాషా, శ్రీను, సాయి పాల్గొన్నారు.

### విద్యుత్తు సమస్యలపై సమీక్షించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం, అక్టోబరు 5, ప్రభాతవార్త:



రాయచోటి నియోజక వర్గంలో నాలుగేళ్ల పాలన కాలంలో 8వేల వ్యవసాయ విద్యుత్తు సర్వీసులు (ట్రాన్స్ ఫార్మర్లు) అందించడం హర్షదాయకమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని విద్యుత్తు సమస్యలపై ఏపీ ఎస్‌పీడీసీఎల్ ఈఈ చంద్ర శేఖర్ రెడ్డితో మండలం రాచపల్లెలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సమీక్షించారు. రైతులకు, వినియోగదారులకు నాణ్య మైన విద్యుత్తు సరఫరాను అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచిం చారు. గాలివీడు మండలంలోని అరవీడు, చీమలచెరువుపల్లెలో నూతన విద్యుత్తు సబ్ స్టేషన్ల నిర్మాణాలకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఒక రాయచోటి పట్టణంలో గృహ వినియోగదారులకు సంబంధించిన 50 విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. రామాపురం మండలం రాచపల్లెలో విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఏఈ వరప్రసాద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పీటీసీ వెంకటరమణ, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ ద్వారకనాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీని తలపిస్తున్న జగన్‌రెడ్డి పాలన

**వైసీపీ అరాచక పాలనపై ఇంటింటి ప్రచారంలో రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**

రాయచోటి, అక్టోబరు 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజలు ప్రతిపక్షాలు స్వేచ్ఛను స్వాతంత్ర్యాన్ని కోల్పోయారని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై వైకాపా ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాయచోటి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాయచోటి పట్టనం తెదేపా కార్యాలయం ఆవరనలో రిలే నిరాహారదీక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హింసాత్మక పరిపాలన కొనసాగుతోందని గతంలో విధించిన ఎమర్జన్సీ పాలన ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తోందని చంద్రబాబు, లోకేష్‌ను అరెస్టు చేస్తే టీడీపీ శ్రేణుల భయభ్రాంతులకు గురవుతారని జగన్‌రెడ్డి కుతంత్రాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ, జనసేన పొత్తు కలయికతో వైకాపా మంత్రులకు, నాయకులకు వెన్నులో చలి పుడుతోందన్నారు. కడిగిన ముత్యంలా త్వరలో జైలు నుంచి చంద్రబాబునాయుడు బయటకు వస్తారన్నారు. ప్రజా వ్యతిరేక పాలనను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించడం జరుగుతోందని సీఎం జగన్ ప్రభుత్వాన్ని తుదముట్టించేంత వరకు కార్యకర్తలు ప్రచారం చేపడతారని తెలిపారు. రాక్షస పాలన పట్ల ప్రజలు విసిగిపోయి అరాచక వైసీపీ పాలనకు త్వరలో చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రిలే నిరాహారదీక్షలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బి.ఖాదర్‌వల్లీ, రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, రామాపురం మండలం క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణ గౌడ్ తదితరులు ప్రసంగించారు. రిలే నిరాహారదీక్షలో నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదర్శవంతంగా నాడు-నేడు పథకం

**జిల్లా పరిషత్ ఛైర్మన్ అకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి**

కడప అక్టోబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం జెడ్పీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి జిల్లాలకు సంబందించి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు,అన్నమయ్య కలెక్టర్ గిరీష్, చిత్తూరు జిల్లా జెడ్పీ ఛైర్మెన్ శ్రీనివాసులు, తంబల్లపల్లి ఎమ్యేలే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,ఎమ్మెల్సీ రామ చంద్రా రెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని, మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని సమాజంలో చిన్న పిల్లలను క్రమశిక్షణతో పెంచి దేశానికి బావి పౌరులుగా తీర్చి దిద్దు తున్నారన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా సేవలందించిన వారికి గత 20 సంవత్సరాలుగా సత్కరించుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ సమాజంలో మంచి విద్యా విధానాన్ని అందించి బావితరాల పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. భారతదేశ చరిత్రలో గురువుకు ఎక్కువ ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలకు జ్ఞానంతో పాటు ముఖ్యంగా క్రమశిక్షణ నేర్పించాలన్నారు. అన్నమయ్య కలెక్టర్ గిరీశ్ మాట్లాడుతూ... ఎంత అత్యున్నత స్థాయిలో ఉన్న వారందరికీ ప్రథమ గురువు ఉపాధ్యాయులేనన్నారు. అనంతరం 400 మందికి పైగా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉపాధ్యా యులకు పురస్కారాలు అందజేసి, సత్కరించి అవార్డులు అందించారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కడప జిల్లా డీఈఓ రాఘవ రెడ్డి, అన్నమయ్య డీఈఓ పురుషోత్తం, మాజీ ఏమ్మెల్సీ పోచం రెడ్డి సుబ్బారెడ్డి, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నారా భువనేశ్వరికి సంఘీభావంగా సుబ్బరాజు యాదవ్

సంబేపల్లె, అక్టోబరు 5, ప్రభాతవార్త:



నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా భువనేశ్వరికి సంఘీభావంగా రాజంపేట పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి కునాసి సుబ్బరాజు యాదవ్ భాస్కర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. గురువారం రాజమండ్రిలో భువనేశ్వరి కలిసి నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారన్నారు. తెదేపా కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడి అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తే టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడదరన్నారు. లోకేష్‌ను, బ్రాహ్మణిని అక్రమ కేసులు పెట్టి బెదిరించాలను కుంటే బెదిరే కుటుంబం మాది కాదన్నారు. చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి బెదిరించాలనుకుంటే బెదిరే కార్యకర్తలు లేరని ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

# అమ్మ, నాన్న తరువాత స్థానం విద్య నేర్పిన గురువులదే

కడప వైద్యవిభాగం, అక్టోబరు 5, ప్రభాతవార్త:

అమ్మ, నాన్న తరువాత ఉపాధ్యాయులదే ఆ స్థానమని నగర ప్రముఖులు కొండా సుబ్బయ్య అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం శుభ సందర్భంగా గురువారం గాంధీనగర్ పాఠశాలలో ఇంగ్లీష్ విద్యా బోధన ఉపాధ్యాయురాలు రూతు ఆరోగ్య మేరీని ఆర్కే సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొండా సుబ్బయ్య చేతులు మీదుగా శాలువాతో పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌కే సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, జిల్లా బీసీ నాయకులు నాదెళ్ల దస్తగిరి పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను సాధించడమే లక్ష్యం

## – వ్యవస్థాపక అధ్యక్షులు పీటీఎం శివప్రసాద్

రాయచోటి రూరల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:



అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరిచి రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను సాధించడమే (బాస్) బారతీయ అంబేద్కర్ సేవే లక్ష్యమని బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పీటీఎం శివప్రసాద్ అన్నారు. రాయచోటి పట్టణంలోని ప్రీతం లాడ్జీలో గురువారం బాస్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమా వేశా నికి అన్ని మండలాల నుంచి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో శివప్రసాద్ మాట్లాడుతూ దేశంలో హక్కులు హర్షించబడుతున్నాయని రాజ్యాంగను నిర్వీర్యం చేసేకుట్రలు చేస్తూ మన ధర్మశాస్త్రంను మళ్లీ జనంపై రుద్దేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ సమావేశానికి బాస్ రాష్ట్ర నాయకులు డా.చంద్రయ్య బాస్, అన్నమయ్య, జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, చిత్తూరు జిల్లా నాయకులు గిన్నెల మనోహర్‌రెడ్డి, రవిశంకర్, సూరి, క్రాంతి పాల్గొన్నారు.

# ఓబులవారిపల్లె మండలపై సవతి ప్రేమ

## ముగ్గురాళ్ల ఆదాయంలో మొండిచేయి చూపుతున్న అధికారులు



ఓబులవారిపల్లె అక్టోబర్ 5,ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ గనులు నుంచి ముగ్గురాయి క్రయ విక్రయాలలో ఎగుమతులలో ఏపీకి కోట్లాది రూపాయలు ఆదాయాన్ని తెచ్చి పెడుతోంది. అయితే సొంత మండలం అయిన ఓబులవారిపల్లె మండలానికి మాత్రం ఏపీఎండీసీ అధికారులు, నాయకులు సవతి ప్రేమను చూపిస్తూ అభివృద్ధిలో సున్నా అనే పదాలకు నిలువెత్తు నిదర్శనంగా నేటి తరానికి మారుతూ ఉంది. ఎంత మంది పాలకులు వచ్చినా ప్రాంతీయ అధికారులు ఉన్నా శీత కన్ను చూపిస్తూ సవతి ప్రేమను పంచుతున్నారని పలువురు ఆరోపణలు,విమర్శలు గుప్పిస్తున్నారు. సొంత తల్లికి అన్నం పెట్టకుండా పెంచిన వారికి మాటలు చెప్పే వారికి ఇతర ప్రాంతాల వారికి ఆదాయ వనరుగా ఏపీ ఎండీసీ నిధులను తమ సొంత నిధులుగా వాడుకుంటూ జేబులు నింపుకుం టూ ఓబులవారిపల్లె మండలాన్ని విస్మరిస్తున్నారని మండల ప్రజల్లో కట్టలు తెంచుకునే ఆగ్రహంతో పలువురు నిరుద్యోగ యువత ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పాలకులు, అధికారులు ఆలోచించి అర్హులకు అందలం ఎక్కించి అనర్హులను కిందికి దించాలని పలువురు అభిప్రా యం వ్యక్తం చేస్తు న్నారు. ఇల్లు, భూములు కోల్పోయి ఎవరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కొంత మంది యువకులు, ఉద్యోగాలు లేక అప్పులు చేసుకొని జీవిస్తున్నారంటే ముక్కున వేలేసుకోక తప్పని పరిస్థితని పలువురు కార్మిక నాయకులు విమర్శిస్తున్నారు.

# జంగిల్ క్లియరెన్స్‌ను తక్షణమే తొలగించేలా చర్యలు చేపట్టాలి

కడప కార్పొరేషన్, అక్టోబరు 5, ప్రభాతవార్త



బుగ్గవంక ప్రహరీ పక్కన నిర్మిస్తున్న 40 అడుగుల రోడ్డు నిర్మాణం పనులలో భాగంగా ఎక్కడైతే జంగిల్ క్లియర్స్ ఉన్నదో వాటిని తక్షణమే తొలగించే విదంగా చర్యలు తీసుకోవాలని కడప నగర పాలక సంస్థ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ అధికారులను ఆదేశం చారు. గురువారం కడప మార్నింగ్ విజిట్‌లో భాగంగా బుగ్గవంక 40 అడుగుల రోడ్డు ఉక్కాయపల్లి గార్బేజ్, ట్రాన్స్ఫర్ పాయింట్‌లలో ఇరిగేషన్, ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. వీధి దీపాల పోల్స్‌ను అమచ్చే విదంగా చర్యలు తీసుకొని సంబంధిత అధికారులకు సూచించారు. అక్కడ నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువలను పరిశీలిస్తూ కోలాల ద్వారా ప్రవహించు డ్రైనేజీ నీటిని సజావుగా వెళ్లేందుకు తగిన ప్రాణాళికలను తీసుకోవా ల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఉక్కాయపల్లి గ్యార్బేజ్ ట్రాన్స్‌పోర్ట్ పాయింట్‌లో శానిటరీ సూపర్‌వైజర్లు సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ హెల్త్ అధికారితో సమావేశంలో భాగంగా అక్కడికి వచ్చే చెత్తను సేగ్రిగేషన్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను హెచ్చ రించారు. బోర్‌వాటర్ వెళ్లే నీటి పైపులైన్లను తగిన మరమ్మతులు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

# బీజేపీ జిల్లా నూతన కమిటీ నియామకం..

కడప కార్పొరేషన్, అక్టోబరు 5, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేవాల మేరకు కడప జిల్లా బీజేపీ నూతన కమిటీని గురువారం జిల్లా అధ్యక్షులు వంగలి శశిభూషణ్‌రెడ్డి నూతన కమిటీని నియమించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గజ్జల రామకృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గోసుల కల్యాణ్‌రాజు, పెదబల్లి సుష్మ, చేకూరి శారదమ్మ, వనం నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, గాలి హరిప్రసాద్, కోనేటి కీష్ణ ప్రదీప్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డిలను అలాగే జిల్లా కార్యదర్శులుగా గుత్తిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎస్.భార్గవ్ యాదవ్, ప్రశాంతి, సుబ్రమణ్యం, కోశాధికారిగా మునగా సతీష్, యువమోర్చా అధ్యక్షులుగా బొమ్మన విజయ్, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా తేరా మహేష్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులుగా శోభాబాయ్, అధ్యక్షులుగా కోడి మూర్తి శ్రీరాములు, మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా వంగలి షఫీవుల్లా, ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా ప్రభకుమార్‌లను జిల్లా అధికార ప్రతినిధులు వాసా చలపతి, పాలెం సురేష్‌రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శులు జీవస్టీ లక్ష్మణరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కె.శ్రీనివాసులు, జిల్లా న్వీనర్ శివకుమార్‌లను ఆయన నియమించినట్లు తెలిపారు.

# పెట్రోల్ పోసి రెండు బైకులు దగ్ధం

మైదుకూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ కడప రోడ్డు సాయినాధపురం సిఎస్ఐ చర్చి దగ్గర బుధవారం రాత్రి 11 గంటల సమయంలో దుండ గులు పెట్రోల్ పోసి రెండు బైకులకు నిప్పు అంటించినట్లు స్థానికులు తెలిపారు. బైకు యజ మానులు భూమిరెడ్డి అనిల్ కుమార్, జయచంద్రుడు, ఇరువురు పోలీసులకు సమాచారం తెలపడంతో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. సాయి నాధపురం, పాత సాయిబాబా గుడి పరిసర ప్రాంతా లలో యువత చెడు అలవాట్లకు బానిసలై ఎక్కువగా తిరుగుతుం టారని మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతుంటారని ఈ ప్రాంతంలో జిల్లా పరిషత్ హై స్కూల్ బ్యాక్ సైడ్ ఎక్కువ జరుగుతున్నాయని పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంతంలో జూనియర్ మహిళా కళాశాల, సాయిబాబా గుడి, సిఎస్ఐ చర్చి, ఎల్లమ్మ గుడి, ఆలయాలు విద్య కళాశాలలు ఉన్నాయి కాబట్టి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిఘా పెంచాలని నిరంతరం అసభ్యకరంగా పరివర్తించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

# ఇద్దరు వ్యక్తుల మిస్సింగ్ కేసు నమోదు

నందలూరు, అక్టోబరు 5 ప్రభాతవార్త

నందలూరు మండలం కుమ్మరపల్లె గ్రామానికి చెందిన షేక్ మహ్మద్ఇగ్బాల్, షేక్ సిరాజుద్దీన్ అనే ఇద్దరు అన్నదమ్ములు 2013, 2018 సంవత్సరంలో ఇంటినుండి వెళ్లి ఇంతవరకు తిరిగి ఇంటికి రాలేదని వారి యొక్క సోదరి షేక్ షకీలాబేగం 04.10.2023న నందలూరు పోలీసుస్టేషన్ నందు ఫిర్యాదు చేయగా నందలూరు పోలీసుస్టేషన్ ఎస్ఐ ఎం.అబ్దుల్‌జహీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తప్పిపోయిన ఇద్దరు వ్యక్తుల గురించి ఏమైనా సమాచారం తెలిసిన యెడల నందలూరు పోలీసుస్టేషన్‌కు తెలపాలని కోరారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష

## ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, అక్టోబరు 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఒక వరంలాంటిదని మండల ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీలోని సచివాలయం-3లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ఎక్కడా ఏ రాష్ట్రం కూడా అమలు చేయని పథకాలు మన ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ పథకం అమల్లోకి తీసుకురావడం జరిగింది. ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోవాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన కంటి పరీక్ష కేంద్రంను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యనారాయణ, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు కలీం, ఎంపిడిఒ సౌభాగ్యం, డాక్టర్ సృజన, చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, వాలంటీర్ లు, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో వరద బాధిత గ్రామాలకు అన్యాయం

## జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అర్బన్, అక్టోబరు 5 ప్రభాతవార్త



అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయిన నదీ పరివాహక గ్రామాల ప్రజలకు జగన్ హయాంలో తీరని అన్యాం జరిగిందని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జగన్‌రాజు పేర్కొన్నారు. గురువారం సాయం త్రం జగన్‌రాజు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా పుల పత్తూరు గ్రామంలో చెయ్యేరునదిలో చంద్రబాబు పోస్టర్లను గుండెపై పెట్టుకుని మా గుండెల్లో నువ్వేనంటూ చంద్రబాబుకు అండగా ఉన్నామంటూ సంఘీ భావం తెలిపారు. అరెస్ట్‌కు నిరసనగా మోకాళ్లపై అర్ధనగ్నం గా కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. సైకో పోవాలి చంద్రబాబు రావాలంటూ పుల పత్తూరు గ్రామంలో నిరసన ర్యాలీ చేశారు. ర్యాలీ సందర్భంగా గ్రామస్థులతో జగన్‌రాజు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ హయాంలో పులపత్తూరు గ్రామానికి తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పులపత్తూరుతో సహా వరద బాధిత గ్రామాల్లో పర్యటించిన తర్వాతే ప్రభుత్వంలో చలనం వచి ందన్నారు. దాతలు నష్టం జరిగిన వరద బాధితులకు అండగా నిలిచి ఆపన్నహస్తం అందించారన్నారు. అయితే ప్రభుత్వం వరదబాధిత గ్రామాలను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పులపత్తూరుతో సహా మందపల్లె, తొగురుపేట, రామచంద్రాపురం, శేష మాంబపురం, గుండ్లూరు గ్రామాల ప్రజలను అన్నివిధాల ఆదుకుంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్ష పదవికి శ్రీనివాసులు రాజీనామా

కడప వైద్యవిభాగం, అక్టోబరు 5, ప్రభాతవార్త:



కడప జిల్లా కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీలపై జరుగుతున్న వివక్షత బేధాలను చూసి సహించలేక ఇప్పటికైనా నోరు విప్పక పోతే కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన వాన్ని అవుతానని భావించి పార్టీకి రాజీ నామా చేసి మాట్లాడుతున్నాని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు గొర్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ మధ్య జరుగుతున్న పరిస్థి తుల నేపథ్యంలో అనేక జిల్లాల్లో ఎస్సీలపైన దాడులు, అఘాయిత్యాలను చూసి సహించలేక పోయానన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 28 సంక్షేమ పథకాలు తీసివేసినా కూడా ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించడం లేదన్నారు. నేను ఖండిస్తున్నా కూడా వద్దు అని నన్ను చాలా సార్లు పార్టీ నాయకులు అణచిపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన తాంతియ కుమారి ఎస్సీ అనే కారణంతో రాష్ట్ర కార్యాలయంలో ఆమె ఛాంబర్ తాళాలు కొన్నాళ్లుగా ఇవ్వక పోవడం చాలా బాధ కలిగించిందన్నారు. ఈ కారణాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి మాత్రం రాజీనామా చేశానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, వెంకటేష్, లోకేష్ పాల్గొన్నారు.

# లైబ్రరీకి సొంతభవనం ఏర్పాటు చేయాలి : డివైఎఫ్ఐ

బద్వేలు అర్బన్ అక్టోబర్ 5, ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలో అద్దె భవనంలో ఉన్న లైబ్రరీకి సొంత భవనం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఉన్న లైబ్రరీ అద్దె భవనంలో నడుస్తుందని సొంత స్థలం కేటాయించి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆ లైబ్రరీలో గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ ఫోర్ ఎస్సై కానిస్టేబుల్ లాంటి పుస్తకాలను లైబ్రరీలో ప్రభుత్వం వారు ఏర్పాటు చేసి గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు సొంత స్థలం కేటాయించి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ దాసరి సుధా మాట్లాడుతూ సంబంధిత అధికారులతో చర్చించి ప్రజలకు అనువైన ప్రదేశంలో అన్ని వసతులతో కూడిన డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున ఉపాధ్యక్షులు ఆంజనేయులు బాల గురయ్యా ట్రెజరర్ సురేంద్ర పాల్గొన్నారు.

# ఎస్టీల భూములు ఎస్టీలకే చెందాలి

ప్రొద్దుటూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఎస్టీల భూములు ఎస్టీలకే చెందాలంటూ మూడు రోజులుగా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన నిరాహార దీక్షలు చేపట్టిన ఎస్టి లంటే అధికారులకు చిన్న చూపు అని అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని సుందరయ్య కాలనీ ఎస్టీ ఎరుకలవాడ వాసులు వాపోయారు. గురువారం రిలే నిరాహార దీక్షలకు స్పందనలేదని ఏడుగురు కాలనీవాసులు వెంకటరమణ, చిన్న గంగాధర్, లక్ష్మి,సరోజ, రంగమ్మ, నాగమ్మ, గంగమ్మ, ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భంగా కాలనీ వాసి వెంకటరమణ మాట్లాడుతూ స్థానిక తాసిల్దార్, ఆర్డిఓ దీక్ష శిబిరం పక్కనే తిరుగుతున్న ఏమిటి సమస్య అని అడిగే అధికారి లేరన్నారు. స్థానిక మూడవ పట్టణ సీఐ శిబిరం వద్దకు వచ్చి ఇది గవర్నమెంట్ స్థలం ఇక్కడి నుండి దీక్షలు చేయ కూడదని తక్షణం ఇక్కడినుండి ఖాళీ చేయాలని అంటున్నారన్నారు. అధికా రులు మాపై దయ చూపకపోవడంతో రిలే నిరాహార దీక్షలు ఆమరణ నిరాహార దీక్షలుగా మారాయన్నారు. భూస్వాముల కోరల్లో నుండి మా జీవితాలను కాపాడాలన్నారు. మా కాలనీ చుట్టూ వెంచర్లు వేస్తున్న మా కాలనీకి గాలి రాకుండా పేదల జీవితాలతో ఆడుకుంటున్న భూస్వాముల భారీ నుండి జిల్లా ఉన్నతాధికారు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు బయన్న, రంగన్న, నారాయణస్వామి, నాగేషు, కృష్ణమూర్తి, రామక్క, పెద్దక్క పాల్గొన్నారు.

# చెన్నమరాజుపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రొద్దుటూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం చెన్నం రాజు పల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సంరక్షణకై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏ ఏ జబ్బులకు రోగ నిర్ధారణ పరీక్షలు వివరాలను పాల్గొన్న వైద్యులను సిబ్బందిని తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ప్రజల ఆరోగ్యం సంరక్షణకై ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రాధాన్యత సంతరించుకుందన్నారు ఒకేసారి ఐదు కోట్ల మంది ఆరోగ్య వివరాలను తెలుసుకొని అవసరమైతే చికిత్సలకు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందన్నారు రాష్ట్ర చరిత్రలో ఏ పాలకులు చేయని విధంగా సీఎం జగన్ ఆరోగ్యానికి పెద్దపీట వేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్ వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పోలీసు కంప్లైంట్ అత్తారింటికి బోర్డు మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి వైసీపీ ఇన్చార్జ్ నష్యం శ్రీనివాసులు నాగయ్య పల్లె రమణారెడ్డి షరీఫ్ ఎంపీడీవో ఎంపీటీసీలు వైసీపీ నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవీణ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత కొన్ని రోజులుగా టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం టిడిపి మహిళా అధ్యక్షురాలు రోగాల లక్ష్మీ నారాయణ ఇటుకల సుబ్ర మణ్యం ప్రసాద్ మణికుమార్ గంటా ప్రభాకర్ టంగుటూరు విశ్వనాథరెడ్డి కొర్రపాటి శ్రీనివాస్ రెడ్డి తమటం భరత్ కుమార్ రెడ్డి గోపవరం ప్రొద్దుటూరు గౌస్ మహంతి భగత్ సింగ్ కాలనీ పట్టణ మాభాష శ్రీనివాసులు తదితరులు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం హేయమైనా చర్యగా అభివర్ణించారు.

# నూతన 33 11 కెవి సబ్‌స్టేషన్ ప్రారంభం

## ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త



మైదుకూరు మండల పరిధి లోని ముక్కొండ గ్రామం వద్ద 4 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కె.వి సబ్ స్టేషన్‌ను బటన్ నొక్కి ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఈ సబ్-స్టేషన్ వాడకం దారులను దృష్టిలో ఉంచుకొని నిర్మిం చడం జరిగిందన్నారు. ఓవర్ లోడ్ తగ్గించడం కొరకు మైదుకూరు మండ లంలో రెండు సబ్‌స్టేషన్లను వ్యవసాయ ఫీడర్స్ డోమెస్టిక్‌లకు ఉప యోగపడు తుందన్నారు. ఎల్లంపల్లి. నంద్యాలంపేట గ్రామాల్లల్లోన్ 500 గృహలకే కాకుం డా జగనన్న కాలనీలలోని 2,800 గృహాలకు ఉపయోగపడే ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ నిర్మించడం జరిగిందన్నారు. మండలంలో ఎకరం స్థలంలో ఎంతో ఇబ్బందిగా నడుస్తున్న సంతను 5 ఎకరముల స్థలంలో నిర్మించి ఇంటర్నల్ రోడ్, పారిగోడ నిర్మించడం జరిగిందన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ కూడా నిర్మించడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మూలే భరత్‌రెడ్డి, అట్లూరు వెంకట సుబ్బారెడ్డి, చాపల షరీఫ్, సింగిల్ విండ ప్రెసిడెంట్ మూలే సుధాకర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘ్నురాం రెడ్డి మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, స్థానిక వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 23వ రోజుకు చేరిన టిడిపి నిరాహారదీక్ష

మైదుకూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం 23వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో దనపాల జగన్, శీనివాసులు, యాపరాల లక్ష్మీనారాయణ, ఆకుల కృష్ణయ్య, పుట్టా ప్రభాకర్, సలీం, రాంబాబు, యాపరాల చిన్నా, రఫీ, నూర్ తధితర నేతలు పాల్గొన్నారు. దీక్షకు మద్దత్తుగా టిడిపి నాయకులతోపాటు ప్రముఖ న్యాయ వాదులు నేత శివరాం నేత శ్రీరాములు పాల్గొన్నారు.

# 23వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు

కమలాపురం, అక్టోబరు 5, ప్రభాతవార్త:



చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు గురువారానికి 23వ రోజుకు చేరుకున్నాయి. కమలాపురం కార్యాలయం వద్ద ఈ రిలే నిరాహారదీక్షల్లో సి.కె. దిన్నె టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పుల్లూరులో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

ఖాజీపేట అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పుల్లూరు పంచాయతీలో ఆర్బికే, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామి రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ రామరాజు ఇరువురు కలసి సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపిస్తుందన్నారు. ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని పేర్కొన్నారు. పుల్లూరు వైసిపి నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం, అవసరమైన వారికి గ్రామాల్లోని క్యాంపులు నిర్వహించి వైద్యం అందించడం, పెద్ద ఆసుపత్రులకు సిఫారసు చేయడం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ సలహాదారు తిరుపాల్ రెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జెడ్పీకో ఆప్షన్ మెంబర్ అచ్చుకట్ల కరీముల్లా, ఎంపీపీ సిద్దిక్, వైసిపి నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, రావులపల్లె వైసిపి నాయకులు మద్దిక నాగేశ్వర్ రెడ్డి, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మురికి కూపాలుగా మారిన కాలనీలు : సిపిఐ

మైదుకూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర గురువారం ధర్నా నిర్వ హించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటీ యూసీ ఏరియా కార్యదర్శి ఏ.వి.శివ రామ్ పాల్గొన్నారు, పేదల కాలనీల పట్ల మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వీడాలని వీణ విజయరామరాజు కాలనీ, చెంచు కాలనీ, వెంకటసుబ్బయ్య కాలనీ లాంటి పేదలు నివసిస్తున్న కాలనీలలో మౌలిక వసతులైన సి.సి.రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల మున్సిపాలిటీ వ్యాప్తంగా వర్షపు నీరు బయటకు పోయే మార్గాలు లేక లోతట్టు ప్రాంతాలు జలమయమై మురికి కూపాలుగా మారి డెంగ్యూ, మలేరియా, జలుబు, జ్వరాలు వచ్చి ప్రజలకు వైద్యం అందుబాటులో లేక ప్రైవేటు ఆసుపత్రులకు పోయి అప్పుల పాలవు తున్నారని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రంగ స్వామికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు పి.భాస్కర్, సిపిఐ కార్యవర్గ సభ్యులు బి.వి. శ్రీనివాసులు, బి.పీరయ్య, వీణ విజయరామరాజు కాలనీ నాయకులు లక్ష్మయ్య, నిజాం, దానం, శంకర్, భరత్, ఆకులభాష, కరిముల్లా, రసూల్ బి, సుబ్బమ్మ, మరియమ్మ, ఎల్లమ్మ, వైష్ణవి, రెహానా, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సును ఆకాంక్షించే తొలి వ్యక్తి ఉపాధ్యాయుడు

## ఎస్ఎస్ఏ పీఓ అంబవరం ప్రభాకర్‌రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 5, ప్రభాతవార్త



స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో గురువారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అవార్డీ టీచర్స్ అసోసియేషన్ సంస్కృతి స్వచ్ఛంద సంస్థ వారి సమన్వ యం తో ప్రముఖ కవి గానుగపెంట హనుమంతరావు అధ్యక్షతన సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులకు మార్కులే పరమావధి కాకుండా విలువలను కూడా బోధించాలి. భారత ఇతిహాసాలలోని సారాంశాలను విద్యార్థులు అవగతం చేసుకునేలా చేయాలి. పద్యాలలోని మాధుర్యం, నీతికథలు తాత్పర్యాలను విద్యార్థులకు ఒంట బట్టేలా చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన 30మంది ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారిణులు సావిత్రమ్మ, శోభారాణి, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి దుశ్శాలువ కప్పి, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో అవార్డీ టీచర్స్ అసోసియేషన్ కెయల్వి రమణయ్య, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సెట్టిపల్లి రవిశంకర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కేశవరెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు విజయమోహన్ రెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య,ఏపిసిపియస్ఇఎ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు యస్ఆర్ జనార్ధన్ రెడ్డి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాయలసీమకు మళ్లీ మళ్లీ మోసమే

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మధ్యలో జల జగడాలకు కృష్ణ ట్రిబ్యునల్‌ని ఆశ్రయించాలని చెప్పారని, కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని, గత అనుభవాల దృష్ట్యా, పోయిన కర్ణాటక ఎలక్షన్లలో రాయలసీమకు అన్యాయం చేస్తూ అపర్ భద్ర ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, దానిద్వారా తుంగభద్ర నుండి రాయలసీమకు వచ్చే నీటిలో కోత పడుతుందని, రాబోయే తెలంగాణ ఎలకన్ల కోసం కృష్ణా జలాలలో తెలంగాణకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతుందని, తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మూలపాకు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణ యం తీసుకునే విషయంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తూ ఉన్నారని, బిజెపి కేవలం ఎన్నికల ఆస్థానాలుగా పలు ప్రాంతాల పలు రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ ఉన్నదని,ఈ విషయంలో రాయలసీమ బిడ్డ అయిన బిజెపి సత్యకుమార్ స్పందించాలని కోరారు. దేశస్థాయిలో పలుకుబడి ఉన్నటువంటి సత్యకుమార్ ఈ విషయంలో తక్షణం ఒక నిర్ణయం తీసుకొని రాయలసీమకు తగు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్న మని రాయలసీమ బిజెపిశాఖ విషయంలో స్పందించ వలసినదిగా కోరారు.

# ఓక్ జూబ్లీ సెలబ్రేషన్స్ మహాసభను జయప్రదం చేయండి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 5, ప్రభాతవార్త

ఏపీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 80 సంవత్సరాల సెలబ్రేషన్ విజయోత్సవ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు తుంగా రత్నప్రదీప్ తెలిపారు. గురువారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబరు 20న అమరావతి ఉండవల్లిలో జరిగే ఓక్‌జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.బీఆర్ అంబేద్కర్ మనవడు భీమారావు యశ్వంత్, అంబేద్కర్ నిహార్, ముఖ్యమంత్రి మంజిల్, కమిషన్ చైర్మన్ డీపీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరత్ మండల్, వీసీకే అధ్యక్షులు తిరుమలన్, ఎంపీలు హాజరు కానున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ 28 పథకాలు పునరుద్ధరిం చడం తదితర వాటిని ప్రభుత్వం అమలు చేయాలని కోరతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, జాయింట్ సెక్రటరీ పాలెం రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి నిత్య ప్రభాకర్, చిన్నప్ప, కొండయ్య, గుర్రప్ప, విక్టర్, నంద తదితరులు పాల్గొన్నారు.

**పేరు మార్చుకోబడినది**

అచ్చుకట్ల హాజీ వల్లి (పాతపేరు) తండ్రి ఇమాం హుసేన్ అడ్రస్ : 19/700, భాగ్యనగర్‌కాలనీ, వెంకటేశ్వరకాలనీ, జమ్ములమడుగు, కడప జిల్లా. ఏపీ. అచ్చుకట్ల దాదాపీర్ (కొత్తపేరు)గా మార్చుకోబడినది. గమనించగలరు.

**పేరు మార్చుకోబడినది**

సానయ్యగారి సరస్వతి (పాతపేరు) భర్త రామసుబ్బారెడ్డి అడ్రస్ : 2/48, బొమ్మవరం, ఓబులవారిపల్లి మం॥ అన్నమయ్య జిల్లా ఏపీ. నా పేరును సన్నయ్యగారి సరస్వతమ్మగా మార్చుకోబడినది గమనించగలరు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష

– డీపీఎంవో డా.లోకవర్ధన్



కలికిరి, అక్టోబరు 5, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్తోమత లేక వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న రోగులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా డీపీఎంవో డా.లోకవర్ధన్ పేర్కొన్నారు. గురువారం కలికిరి పంచాయతీ–2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి డీపీఎంవో డా.లోకవర్ధన్ హాజరై వైద్యసిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు శిబిరాలు నిర్వహించే ముందే గ్రామాల్లో సర్వే చేసి రోగాలతో బాధపడుతున్న వారికి టోకెన్లు అందజేసి వారు పంచాయతీల్లో జరగనున్న మెడికల్ క్యాంపులకు వచ్చేలా చూడాలని డీపీఎంవో ఆదేశించారు. అదే విధంగా ప్రజలు జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. ఈ శిబిరానికి సుమారు 200 మంది ప్రజలు హాజరు కాగా వారికి పరీక్షలు నిర్వహించి 20 మందికి మెరుగైన చికిత్సలు అందేలా రెఫర్ చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య, కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైద్య, విద్య, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కలికిరి జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, పంచాయతీ కార్యదర్శి విజయేంద్ర, వార్డు మెంబర్ ఖాదర్‌బాషా, సచివాలయ సిబ్బంది, వైద్యాధికారులు చిన్నరెడ్డప్ప, కావ్యగంధ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతోనే పంచాయతీలో పలు అభివృద్ధి పనులు

– సర్పంచ్ బీబీ ఆయేషా



కలికిరి, అక్టోబరు 5, ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే సహకారంతోనే పల్లఓలు పంచాయతీలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పల్లఓలు పంచాయతీ సర్పంచ్ బీబీ ఆయేషా పేర్కొన్నారు. గురువారం సర్పంచ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ పంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వెంటనే సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అలాగే పంచాయతీలో గత 30 సంవత్సరాలుగా పరిష్కారం కాని కబరస్తాలో ఎమ్మెల్యే సాకారంతో విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసి ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాలనీలో గత 20 సంవత్సరాలుగా విద్యుత్తు సమస్య ఉండడం తో ఆ సమస్యను గురువారం విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు తీగలను ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారం అయ్యిందన్నారు. పంచాయ తీలో మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీలోని లింగపల్లెలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు దారి సమస్యతో ఇబ్బందులు పడుతుండగా ఆ సమస్యను సైతం ఎమ్మెల్యే చింతల సహకారంతో తన రాజకీయ గురువైన మైనార్టీ సీనియర్ నేత జుబేర్ అహ్మద్ సహకారంతో దారి సమస్య పరిష్కరించినట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీలో అభివృద్ధి పనులు చేసేందుకు అన్ని శాఖల అధికారులు తనకు సహకరిస్తుండడంతోనే అభివృద్ధి పనులు చేస్తున్నానని సర్పంచ్ బీబీ ఆయేషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ యువ నాయకులు ఇస్తియాక్ అహ్మద్, జునీద్, స్కూలు కమిటీ ఛైర్మన్ షమీవుల్లా, విద్యుత్తు లైన్‌మెన్ అబ్దుల్‌లు పాల్గొన్నారు.

## మదనపల్లెలో కొనసాగుతున్న టిడిపి దీక్షలు

22వ రోజుకు చేరిన మేముసైతం దీక్ష



మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేముసైతం రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం నాటికి 22వ రోజు రిలేనిరాహారదీక్ష చేరింది. అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలేనిరాహారదీక్షల్లో మాజీ ఎమ్మెల్యే తనయులు యశశ్వీరాజ్, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్‌లు మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేకనే కక్షసాధింపుతో అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. కక్షసాధింపులకు ప్రభుత్వం ఇకనైనా స్వస్థి పలకాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందనేది వైసిపి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలకంఠ, మోడెం సిద్దప్ప, రామక్రిష్ణ, యశశ్వీరాజ్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, ఎస్ఎం.రఫీ, మేకల రెడ్డిశేఖర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జేసి



మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని రూరల్ మండలంలో కాపు కళ్యాణమండపం, లారీ అసోసియేషన్ వారికి కేటా యించిన ప్రభుత్వ స్థలాల ను గురువారం జాయింట్ కలెక్టర్ పర్మాన్‌అహ్మద్‌ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల వారికి కేటాయించిన స్థలాలను ఆర్డీఓ ఎంఎస్.మురళితో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకాచలపతి, తహశీల్దార్ మహబూబ్‌చాంద్, ఆర్ఐ, సర్వేయర్లు పాల్గొన్నారు.

## భరతమాత సేవలు అభినందనీయం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :



భరతమాత స్ఫూర్తికేంద్రం ట్రస్టు వారి ఉచిత సేవలు అభినందనీయమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట ప్రాథమిక పాఠశాల నుంచి పిల్లలకు బుక్కు, పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పిల్లల విద్యాభివృద్ధి కోసం భరతమాత ట్రస్టు చేపడుతున్న సేవలు అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డిఆర్.జగదీష్, పెరవళి శ్రీనివాసులు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగళ్లులో స్వచ్ఛాభారత్‌పై ర్యాలీ



కురబలకోట, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

స్వచ్ఛాభారత్‌పై అంగళ్ళులో గురువారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కలిగించేలా నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛాభారత్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పరిసరాలను మెరుగుపరుచుకోవాలని డిఎల్‌డిఓ లక్ష్మీపతి అన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే అంటురోగాలు దూరం అవుతాయని అయన తెలిపారు. స్వచ్ఛాభారత్‌పై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరచిన విద్యార్థలకు అంగళ్ళు జడ్పిహైస్కూల్‌లో స్థానిక సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ నాగరాజ, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, ఈఓపిఆర్‌డి అబ్దుల్‌షూకూరు, ఎంజిటి ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 30మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



కురబలకోట, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్, ఎంబిఏ చదువుతున్న 30మంది విద్యార్థులకు మెరిట్‌స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఎస్ఆర్‌జిందాల్ కంపెని ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు కొందరికి రూ.9వేలు, మరికొంతమందికి రూ.16500చొప్పున ఈ స్కాలర్‌షిప్‌లను ఆ కంపెనీ అందచేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఆ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్‌లు అభినందించారు.

## కేసిపల్లెలో జగనన్న ఆరోగ్యసురక్ష



రామసముద్రం, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

మండలంలోని కేసిపల్లె సచివాలయంలో గురువారం జగనన్నసురక్ష కార్యక్రమంకు అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి మాట్లాడుతూ ఏపిలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న తపనతో అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఇంటివద్దకే డాక్టర్లు వచ్చి ఆరోగ్య విషయాలపై చర్చించి పలు రోగాలను పరీక్షించి ఉచితంగా మందులను, కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మెన్ కేశవరెడ్డి, మాజీ మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్లు బాబుస్వామి, ఎంపిడిఓ నారాయణస్వామి, ఐసిడిఎస్ చంద్రకాంత, ఎస్ఐ చంద్రశేఖర్, డిటి శ్రీనివాసరావు, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన బాధ్యత

వాల్మీకిపురం, అక్టోబరు 05 ప్రభాతవార్తః



మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని మండల ప్రత్యేక అధికారి శివరామమూర్తి అన్నారు. గురువారం మండలంలోని విటలం పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామస్తుల సమావేశాన్ని ఉద్దేశించి శివరామమూర్తి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంచి కార్యక్రమం అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంచి కార్యక్రమం అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట ప్రభుత్వాధికారులు వైద్యులు, మన ఇంటి వద్దకే వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ప్రజలందరూ వైద్యపరీక్షలు చేయించుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. అనంతరం గ్రామంలో 250 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల, తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్, ఎంపీడీఓ షబ్బీర్‌అహ్మద్, సర్పంచిలు శ్వేత, సుధారాణి, నాయకులు రవీంద్రారెడ్డి, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా హెచ్‌ఎం శ్రీదేవి

వాల్మీకిపురం, అక్టోబరు 05 ప్రభాతవార్తః



స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న శ్రీదేవి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. గురువారం కడప జడ్పీ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ అమర్నాథ్‌రెడ్డి చేతులు మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంసాపత్రాన్ని ఆమె అందుకుంది. హెచ్‌ఎంకు అవార్డు రావడం పట్ల మండల విద్యాశాఖ అదికారులు, ఉపాధ్యాయ బందం సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలిని వాల్మీకిపురం గ్రామస్తులు సైతం అభినందించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఓ వరం



కేవి.పల్లె, అక్టోబరు 05 ప్రభాతవార్తః

మండలంలోని సొరకాయలపేట పంచాయతీ మిన్నమరెడ్డిగారిపల్లె నందు గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజలు అధికంగా వచ్చి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి ఉచితంగా మందులు వైద్య సిబ్బంది పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచి సుజాత, ఎంపీటీసీ బంగారమ్మ, మండల సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, మండల అభివద్ది అధికారి మెడికల్ సూపర్‌వైజర్ డాక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే జగనన్న ధ్యేయం



కలకడ, అక్టోబరు 05 ప్రభాతవార్తః

మండలంలోని ఎనుగొండపాలెం పంచాయతీ ఎంపీయూపీ స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ ప్రారంభించారు. అసందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరి ఆరోగ్యం బాగుండాలని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ఈజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఈజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని పేదలందరికి సమీపంలో మెరుగైన వైద్యసేవలు అందించాలని అవసరమైతే ఆరోగ్య శ్రీ కింద రెఫర్ చేయడం జరుగుతుందని మంచి ఆలోచనతోనే ఈకార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది పేదలకు ఈజగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో చర్మవ్యాధి నిపుణులు కంటి వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని అలాగే హిమోగ్లోబిన్, బీపీ పరీక్షలు, మలేరియా, డెంగ్యూ, పరీక్షలు చేస్తారని పేదలకు అవసరమైన మందులు ఇచ్చి సలహాలు సూచనలు ఇస్తారని సీఎం ప్రవేశపెట్టిన ఈజగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించాలని ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల మాటలు ఎంత ఇష్ట ఐశ్వర్యం ఉన్న ఆరోగ్యం బాగలేకపోతే ఏమీ చేయలేమని ఆరోగ్యంగా ఉంటే ఏదైనా చేయవచ్చు. అని మంచి సమాజాన్ని నిర్మించాలని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అదికారి రవిచంద్రబాబు, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ మునీంద్రనాయక్ , మెడికల్ ఆఫీసర్సు కిశోర్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరావు, జవహర్, వైస్‌ఎంపీప ఈశ్వర్‌నాయుడు, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటరమనారెడ్డి పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సర్పంచి మంజుల, వైసీపీ నాయకులు మోహన్‌రాజ సురేష్, సెక్రటరీ, జయచంద్ర, శివాజీ, సచివాలయ, అంగన్‌వాడీ, వలంటీర్లు తదితర్లు పాల్గొన్నారు.

## జానం సుజాతకు జోనల్ స్థాయి బెస్టు టీచర్ అవార్డు

పీలేరు, అక్టోబరు 5 ప్రభాతవార్తః



స్థానిక అయ్యప్పరెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జానం సుజాతకు జోనల్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారు. గత 33 సంవత్సరాలుగా విద్యాశాఖకు చేసిన సేవకు స్పెషల్ టీచర్‌గా మండల గర్ల్ చైల్డు డెవలప్‌మెంటు ఆఫీసర్‌గా మండల రీసోర్సు పర్సన్‌గా జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా సేవలను అందించినందుకు విద్యార్థులకు సాంకేతికను జోడించి బోధించినందుకు గుర్తించి అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈఅవార్డును ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లా పరిషత్ అధ్యక్షులు ఆకేపాటి అమర్నాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, కడప జిల్లా కలెక్టర్ విజయరామిరెడ్డి, అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం, వైఎస్సార్ కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి, తంభళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. పై అవార్డుల కార్యక్రమం కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం లో ఆకేపాటి ట్రస్టు ఆద్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా జానం సుజాత మాట్లాడుతూ ఈఅవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని తన మూడు దశాబ్దాల సర్వీసులో తన విద్యార్థులు ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారని ఇంకా పుస్తక విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తన శక్తి మేర కషిచేస్తానన్నారు.

## 15లీటర్ల నాటుసారా స్వాధీనం ఇద్దరు అరెస్టు

పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్తః



స్థానిక ఎస్ఈబీ సీఐ గురు ప్రసాద్‌కు అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని తలపుల వడ్డేపల్లె అటవీ ప్రాంతంలో దాడులు చేయగా తలపుల గ్రామానికి చెందిన రెడ్డెమ్మ, మొరవ వడ్డేపల్లెకు చెందిన హరినాథ్‌లు ఇద్దరు అటవీ ప్రాంతంలో సారా తయారుచేసుకుని ప్లాస్టిక్ బిందెలో 15 లీటర్ల సారాయి తీసుకుని వస్తుండగా అరెస్టుచేసి కేసు నమోదుచేసి కోర్టు నందు హాజరుపరిచారు. ఈదాడులలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సుందరం, సుధాకర్, బాలకష్ణ గంగా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాయితీ బుడ్డశనగలు పంపిణీ

కొండాపురం, అక్టోబరు 05, ప్రభాతవార్త :

కొండాపురం మండలంలో శుక్రవారం నుండి రైతులకు రాయితీ బుడ్డశనగలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎ.వి.రామాంజనేయులురెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 3554 క్వింటాళ్ల శనగలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. క్వింటా ధర రూ.8100 కాగా 40శాతం సబ్సిడీ రూ.3240 పోను రైతులు రూ.4860 చెల్లించాలని తెలిపారు. శనగలు కావల్సిన రైతులు సమీపంలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని ఆయన కోరారు. విత్తనాలు తీసుకున్న వారు శనగ పంట సాగుచేసి ఈక్రాప్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## రాయితీ శనగలు పంపిణీ

సింహాద్రిపురం, అక్టోబరు 05, ప్రభాతవార్త :



కసనూరు రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు గురువారం రాయితీ శనగలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాయితీతో కూడిన శనగలను పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

వైస్ ఎంపిపి రమణారెడ్డి

రామసముద్రం, అక్టోబర్ 5 ప్రభాతవార్త :



మండలంలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి రమణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన కేసిపల్లెలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సురక్షలో దీర్ఘకాలిక రోగాలైన బీపి, షుగర్, గల్ల, కంటి పరీక్షలతో పాటు మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేసిపల్లె సచివాలయంలో 1361మందికి పరీక్షలు నిర్వహించి జిల్లాలో మొదటిస్థానం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లీలను ప్రత్యేకంగా అభినందించారు.

## గేటు నాలుగు రోడ్ల కూడలిలో చెత్త తొలగింపు



గాలివీడు, అక్టోబర్ 5(ప్రభాతవార్త):

మండలంలోని గోరాన్‌చెరువు గేటు నాలుగు రోడ్ల కూడలిలో చెత్తను తొలగించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. గేటు వద్ద హోటళ్ళ, బిర్యానీ సెంటర్లలో ఆహార పదార్థాలు చికెన్ సెంటర్లలోని కోళ్ల వ్యర్థాలను నిర్వాహకులు గేటు నాలుగు రోడ్ల కూడలిలో పడేస్తుండటంతో దుర్వాసన వస్తోందని స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తుండటంతో సర్పంచ్ దీప్తి పంచాయతీ కార్యదర్శి సరోజమ్మలు స్పందించారు. గురువారం పంచాయతీ ఆధ్వర్యంలోట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి ట్రాక్టర్లో అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఇక నుండి గేటు నాలుగు రోడ్ల కూడలి నందు చెత్తను పడేయకుండా ట్రాక్టర్ వచ్చినపుడు ఆ బండిలో వేయాలని ఎక్కడబడితే అక్కడ వేయకుండా పరిశుభ్రతకు చోటివ్వాలని కోరారు. ఎవరి షాప్స్ దగ్గర వాళ్ల చెత్తబుట్టలో ఏర్పాటు చేసుకొని బండి వచ్చినప్పుడు అందులో వేయాలని సూచించారు.

## రైల్వేబోర్డుమెంబరుగా గడ్డం చెంగల్‌రాజు

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి గడ్డం చెంగల్‌రాజు రైల్వేబోర్డుమెంబరుగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్రంలోని రైల్వే నిలయంలో రైల్వే ఉన్నతాధికారి నుంచి తన నియామక పత్రాన్ని అందుకున్నట్లు చెంగల్‌రాజు తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి పట్ల రైల్వేకోడూరు నియోజకవర్గ క్షత్రియ సంఘం నాయకులు, బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పట్టణ అభివద్దికి పూర్తి సహకారం అందిస్తాం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు,అక్టోబరు 05 ప్రభాతవార్తః

పీలేరు పట్టణ అభివద్దికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిలతో కలిసి సంపూర్ణ సహకారం అందిస్తానని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి ఉప సర్పంచిగా ఉన్న జీనత్ షఫీ చేత రెండున్నర ఏళ్ల కోసం సర్పంచిగా ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డిలు మాట్లాడుతూ పీలేరు పంచాయతీకి ఎంతో మంది ఉద్దండులు సర్పంచిలుగా తమ సేవలను అందించారన్నారు. జీనత్ షఫీ మొదటి మహిళా సర్పంచిగా బాధ్యతలు చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన జీనత్ షఫీ మాట్లాడుతూ పీలేరు అభివద్ది లక్ష్యంగా చెప్పారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన అతిధులను వైసీపీ నాయకులు గజమాలలతో సత్కరించారు. అదేవిధంగాభాకరాపేటకు చెందిన షాజహాన్‌బాషా నూతన సర్పంచి దంపతులను ముత్యాల హారాలు, తలపాగాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నల్లారి తిమ్మారెడ్డి, జడ్పీటీసీ ఏటి .రత్నశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు ఎన్‌వి. చలపతి, హరిత వెంకటరమణ, డీసీసీబీ డైరెక్టర్ మస్తాన్‌సాహెబ్, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వెంకటరమణారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, పంచాయతీ వార్డు సభ్యులు తహశీల్దారు ధనుంజయలు, పంచాయతీ ఈఓ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపు ఏర్పాట్ల పరిశీలన

పులివెందుల రూరల్, అక్టోబరు 05, ప్రభాతవార్త :

పులివెందుల మండలంలోని యర్రబల్లె కొత్తపల్లె గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎంపీడీవో వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. సచివాలయం పరిధిలోని నాలుగు గ్రామాలకు సంబంధించి 215మందిని గుర్తించామని, వీరందరికీ మరోసారి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు.కార్యక్రమాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కౌన్సిలర్ కిషోర్ సహాయంతో అనాథను ఆశ్రమానికి తరలింపు

పులివెందుల, అక్టోబరు 05, ప్రభాతవార్త :



పట్టణంలోని చిన్నన్న రూముల లో ఉన్న అనాథను గురువారం కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ సాయంతో అనాథ ఆశ్రమానికి తరలించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వెళ్లిన మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్ ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిలు పాత బీసీ వసతిగృహంలో ఉన్న గోవర్ధన్ అనే అనాథను గుర్తించారు. భార్య, పిల్లలు ఉన్నా కూడా తనకు పక్షవాతం వ్యాధి ఉండడం వల్ల తనను ఎవరు పట్టించుకోలే దన్నారు. స్థానికులు ఇక్కడ ఉన్న తనకు సమయానికి ఆహారం తెచ్చి పెడుతున్నా రన్నారు. ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ స్నేహిత అమృ తహస్తం సేవా సంస్థ అధ్యక్షుడు రాజు ద్వారా గోవర్ధన్‌ను వేంపల్లె రాజీవ్‌నగర్ లోని మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమానికి తరలించారు.కార్యక్రమంలో సేవా సమితి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.

## బైకును ఢీకొట్టిన ట్రాక్టరు



సింహాద్రిపురం, అక్టోబరు 05, ప్రభాతవార్త :

సింహాద్రిపురం మండలంలోని బలపనూరు నుండి బి.కొత్తపల్లెకు వెళ్లే రోడ్డు మార్గంలో గురువారం బైకును ట్రాక్టరు ఢీకొన్న ప్రమాదంలో అంకయ్య అనే వ్యక్తి గాయపడ్డాడు. అంకాలమ్మ గూడూరు గ్రామానికి చెందిన అంకయ్య కూలి పనికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు 108 వాహనంలో పులివెందుల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూదరుల అరెస్టు

సింహాద్రిపురం, అక్టోబరు 05, ప్రభాతవార్త :

సింహాద్రిపురం మండలంలోని జంగంరెడ్డిపల్లెలోని సత్రం వెనుకవైపు ఉన్న కంపచెట్లలో గురువారం ఉదయం ఆరుగురు వ్యక్తులు మంగతాయి జూదం ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.15300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సింహాద్రిపురం ఎస్సై రోషన్ తెలిపారు. మండలంలోని ఎక్కడైనా అసాంఘికకార్యక్రమాలు జరుగుతూ ఉంటే ప్రజలుతమ దృష్టికి తేవాలన్నారు.

## ఓల్డ్ పెన్షన్ స్కీంను మాత్రమే అమలు చేయాలి

**రాయచోటి రూరల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



ఓల్డ్ పెన్షన్ స్కీంను మాత్రమే అమలు చేయాలని కోరుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు రాయచోటి తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని అలాగే అసెంబ్లీ ఆమోదించిన జీపీఎస్ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం బీటీఏ రాయచోటి మండల శాఖ అధ్యక్షుడు రవిశంకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీటీఏ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, బీటీఏ ఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష...ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష

**రాయచోటి రూరల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

రాయచోటి ఎస్ఎస్ కాలనీ, ఫయాజ్ ఫంక్షన్ హాలులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ గురువారం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష, ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని ఫయాజ్ బాషా అన్నారు. ఎస్ఎస్ కాలనీ ఫయాజ్ ఫంక్షన్ హాలు నందు వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ నందు అన్ని రకాల రోగాలకు ప్రత్యేక డాక్టర్లతో వైద్య పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషితో నాలుగు ప్రైమరీ హెల్త్ సెంటర్లతో పాటు వంద పడకల ఆసుపత్రి నిర్మించి ప్రజలకు మంచి వైద్యం అందించాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మంచి వైద్యం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, 13 వార్డు వైసీపీ నాయకులు ఫయాజ్ అహ్మద్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజుని కలిసిన తెలుగుదేశం నాయకులు

**రాజంపేట, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు యల్లటూరు భవన్ జనసేన పార్టీ కార్యాలయంలో రాజంపేట పట్టణ డిడిపి ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్, పతకమూరి మల్లికార్జున నాయుడు, బలగాల సురేష్‌నాయుడు తదితరులు మర్యాదపూర్వకంగా కలసి రాజంపేట నియోజకవర్గ రాజకీయ స్థితిగతులపై చర్చించారు. వీరితో పాటు రాజంపేట జనసేన నేతలు శింగంశెట్టి, నరేంద్ర, నాసర్‌ఖాన్, పివిఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**– మండల అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, డీపీవో ధనలక్ష్మీ**

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, డీపీవో ధనలక్ష్మీలు పేర్కొన్నారు. స్వచ్ఛతా ఏక్ సంకల్ప కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి మూడు రోడ్ల కూడలిలో నిర్వహించిన మానవహారంతో పాటు ఎంపీడీవో కార్యాలయం వరకు విద్యార్థులు, సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల డెంగీ, మలేరియా తదితర జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు దరి చేరవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, ఎంఈవో చక్రేనాయక్, ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి, ఈఓపీఆర్డీ పట్నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు చాన్ బాషా, సుబ్బరాజు, వెంకటరమణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సచివాలయ సిబ్బంది, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగవద్గీత పారాయణం విజయాలకు సంకేతం



**సంబేపల్లె, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

భగవద్గీత పారాయణం ద్వారా అపజయాలకు తావు లేకుండా విజయాలకు సంకేతాలని మండల విద్యాశాఖాధికారి రమాదేవి తెలిపారు. గురువారం మండలంలోని పీఎన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్కూలు కమిటీ ఛైర్మన్ జిల్లా అనిల కుమార్, కట్ట వెంకట బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి భగవద్గీత పారాయణ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ చదువుతో పాటు మంచి నడవడిక క్రమశిక్షణ సమాజంలో ఎలా బతకాలి కష్టం వచ్చినప్పుడు ఆ కష్టాన్ని ఎలా ఎదుర్కోవాలి తదితర సమస్యలను ఎలా ఎదుర్కోవాలి ఒక్క భగవద్గీతలోనే ఉందన్నారు. ఇందులో ముఖ్యంగా 12, 13వ అధ్యాయాలు చాలా గొప్ప వని కచ్చితంగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, సుభాషిణి, పుష్పవతి, విశ్రాంత ఉపాధ్యాయుడు రామకృష్ణ, పార్వతి, పూజారి జయరాములు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

**చిన్నమండెం, అక్టోబర్ 5ప్రభాతవార్త:**

మండలంలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లి వద్ద మదనపల్లి-రాయచోటి ప్రధాన రహదారిలో గురువారం ఉదయం కారు ఢీకొన్న సంఘటనలో మండ్లవారికోటకు చెందిన నక్కల శ్రీనివాసులురెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు శ్రీనివాసుల్‌రెడ్డి గొర్ల వద్దకు వెళ్తుండగా గుర్రంకొండ వైపు నుండి రాయచోటి వైపు వెళ్తున్న ఎపి26ఎఎఫ్ 4220 నెంబర్ గల కారు శ్రీనివాసులురెడ్డిని ఢీకొంది. ఈ సంఘటనలో ఎగిరిరోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాసులురెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.






## ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

**– జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్**

**రాయచోటి, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జగనన్న సురక్ష ఆరోగ్య క్యాంపు శిబిరాల వద్ద ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల నిర్వహణపై వైద్యాధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. అధికారులు కూడా క్యాంపుల నిర్వణ బాగా చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తోంది. ఈ శిబిరాలకు స్పెషలిస్టు డాక్టర్లు మెడికల్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారు. ఇందుకు అందరినీ అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ వీసీలో డీఎంహెచ్‌వో డా.కొండయ్య, డీసీహెచ్ఎస్ డా.సుకుమార్, మెడికల్ అధికారి డా.రియాజ్, జీఎస్‌డబ్ల్యూఎస్ మనోహర్ రాజు, సర్వే ఏడీ జయరాజ్, సోషల్ వెల్ఫేర్ అధికారి జాకీర్ హుసేన్, ఇరిగేషన్ అధికారి కృష్ణమూర్తి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్‌కు సన్మానం



**బద్వేలు అర్బన్, అక్టోబరు 5, ప్రభాతవార్త:21**

బద్వేలు వర్కింగ్ జర్నలి స్టుల అసోసియేషన్ సంఘం అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటే ష్, బోర్డాఫ్ డైరెక్టర్స్ వల్లం కొండు వెంకటరమణకు గురు వారం అమ్మ డ్రైవింగ్ స్కూల్లో కాలువ నాగరాజా, చెన్నయ్య, ఎం.రవిశంకర్, ప్రభల వీటి వెంకటరమణ, మేరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మంచా నాగార్జున, గాజులపల్లె కుమార్, సురేష్, బండి శ్రీనివాసులు (బెటాలియన్), ఎనమల శ్రీదర్, మౌలాలిల తో పాటు పలువురు శాలువాలు, పూలమాలలతో ఇరువురిని ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. పలువురు మాట్లాడుతూ ప్రజలకు, అధికారులకు వారధిగా పనిచేస్తున్న విలేకరుల సేవలు మరువలేనివన్నారు. ప్రజాసమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని వారు కోరారు.

## 50 కుటుంబాలు నగరి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిక

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 5ప్రభాతవార్త:**



తిమ్మారెడ్డిపల్లె గ్రామ పంచాయతీలో చిన్న కప్పలపల్లి గ్రామం నుంచి వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి 50 కుటుంబాలు గురువారం నగిరి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తేదేపా యువ నాయకుడు రితీష్‌కుమార్‌రెడ్డిలు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్. నాగభూషణం, సి. కోనయ్య, లక్ష్మయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలను బాధ్యతగా నిర్వర్తించండి

**ఎస్‌పి కృష్ణారావు**

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త**



చట్టాలను బాధ్యతగా నిర్వర్తించాలని అన్నమయ్య జిల్లా ఎస్‌పి కృష్ణారావు తెలిపారు. గురువారం స్థానిక రైల్వేకోడూరు పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఆయన స్థానిక పోలీసుస్టేషన్‌లోని పనితీరును తనిఖీ చేసి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాల పట్ల బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్‌పి కృష్ణారావు అన్నారు. ట్రాఫిక్, పలురకాల సమస్యలను పరిష్కరించేదిశగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి చైతన్య, సిఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐలు డాక్టర్ నాయక్, వెంకటేశ్వరు ,, సిబ్బంది

## అభివృద్ధికి ఆరోగ్యానికి అంతరాయం బాల్య వివాహాలు

**– కార్యదర్శి నిఖిత**

**గోపవరం, అక్టోబర్ 5 ప్రభాతవార్త;**

అభివృద్ధికి ఆరోగ్యానికి తీవ్ర అంతరాయాలు బాల్య వివాహాలు అని కార్యదర్శి నిఖిత అన్నారు. రాచాయిపేట గ్రామ సచివాలయంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం గురువారం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ గతంలో నిర్వహించే బాల్య వివాహాలవల్ల ఆ కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవన్నారు. ఆర్థికంగా, మానసికంగా, ఎన్నో కుటుంబాలు రకరకాలైన ఇబ్బందుల పాలైయ్యేవారన్నారు. ప్రస్తుతం బాల్యవివాహాల నిర్మూళన కోసం ఎన్నో చట్టాలను ఏర్పాటు చేసారు. ఆ గ్రామ ఎంపిటిసి భాగ్యమ్మ మాట్లాడుతూ బాలికల ఆదార్ కార్డులో 18 సంవత్సరాల వయస్సు నిండిన తరువాతనే వారికి వివాహం చేయాలన్నారు. వివాహ విషయాలలో నిభందనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపట్టే విదగా చట్టాలు వచ్చాయన్నారు. అదే విదంగా బాల్య వివాహాల నిర్మూళన విషయం పై గ్రామస్తులతో చర్చించడం జరిగిందది. కార్యక్రమంలో మహిళా పోలీసు నాగేంద్ర మణి, హెచ్ఎం శ్రీనివాసులు, సుబ్బరాయుడు, అగన్‌వాడీ బారతి, ఆనిమేటర్ జయకుమారి పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**గాలివీడు, అక్టోబర్ 5(ప్రభాతవార్త):**



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన బి.సుబ్బరాయుడు (భౌతికశాస్త్రం), సౌభాగ్యమ్మ (జీవశాస్త్రం), రాజేశ్వరి (ఇంగ్లీష్), గోరాన్‌చెరువు యూపీ పాఠశాలకు చెందిన నాగబసమ్మ, నూలివీడు సరస్వతి పాఠశాలకు చెందిన గంగాధర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. వీరికి గురువారం జడ్పీ కడప నందు జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. వీరిని మండలంలోని ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

## భీమగుండంలో జగనన్న ఆరోగ్య సురక్ష

**జమ్మలమడుగు, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమగుండం గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఎంఆర్ఓ, డిప్యూటీ డీఎంహెచ్‌వో, డాక్టర్లు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్, ఎంపీటీసీ, ఆరోగ్యశాఖ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం

**పులివెందుల, అక్టోబరు 05, ప్రభాతవార్త :**



పేద ప్రజల అభ్యున్నతే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బుల్లా వీరప్పవీధి, చిన్నన్నరూములు, తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ఆయన వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కమిషనరు నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, కన్వీనర్లు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ఇంటి వద్దకే వైద్యసేవలు



**వీరపునాయునిపల్లె, అక్టోబరు 05, ప్రభాతవార్త :**

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాయని ఎంపీపీ రఘునాథరెడ్డి అన్నారు. వీరపునాయునిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగిరెడ్డిపల్లె సచివాలయం హైస్కూల్‌లో గురువారం జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలందరు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 400మంది రోగులకు వైద్యసేవలు అందించినట్లు వైద్యాధికారి మహమ్మద్ తాహ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జ్యోతి, పృథ్వీ, స్పెషలిస్టు వైద్యులు క్రిష్ణకుమార్, దీపక్, ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దారు శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## స్కిల్ స్కాం కంటే పులివెందులలో వైఎస్ఆర్ విగ్రహాల ఖర్చే ఎక్కువ

**– మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**

**పులివెందుల, అక్టోబరు 05, ప్రభాతవార్త :**




స్కిల్ స్కాం కేసులో ప్రభుత్వం చెబుతున్న మొత్తం కంటే పులివెందులలో వైఎస్ఆర్ విగ్రహాలకు పెట్టిన ఖర్చు ఎక్కువ అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో స్థానిక తెదేపా కార్యాలయం వద్ద గురువారం నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 40మందితో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఏడాది క్రితమే సర్కిళ్లను నిర్మించి మళ్లీ వాటిని ఇప్పుడు పగలగొట్టి మళ్లీ నిర్మిస్తున్నారన్నారు. అలాగే పులివెందుల అన్ని రింగ్‌రోడ్డులలో ఉన్న సర్కిల్‌లో బాగున్న వైఎస్ఆర్ విగ్రహాలకు బదులుగా మళ్లీ నూతన వైఎస్ఆర్ విగ్రహాలు ఏర్పాటుకు రూ.లక్షలు ఖర్చు పెట్టారన్నారు. సొంత ఊరిలోనే ఎంత స్కాం జరుగుతోందో చూసుకోవాలన్నారు. జగన్ స్కాంను చేసినట్లు చూపించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. వచ్చే వారం చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టించి ప్రతిపక్షాలను భయపెట్టి ఎన్నికలను ఏకపక్షంగా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఏ వర్గ ప్రజలు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు. ప్రజలు జగన్ పాలనను అసహ్యించుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడం తథ్యమని, మళ్లీ ప్రజా ప్రభుత్వం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి కుమారుడు రామిరెడ్డి, సోదరుడు జోగిఎడ్డి, పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, తొండూరు మండల అధ్యక్షుడు శివమోహన్‌రెడ్డి, సింహాద్రిపురం మండల సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్లు తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, రాష్ట్ర మైనార్టి కార్యదర్శి మహబూబ్‌బాషా, వేంపల్లె షరీఫ్, అన్ని మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, కాంబల్లె గంగాధర్‌రెడ్డి, రమణారెడ్డి, ఖాసిం, రవి, దేవి, బింగి లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే జగనన్న సురక్ష కార్యక్రమం

**– ఎమ్మెల్యే డాక్టర్ సుధ**

**బద్వేల్ అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త;**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యవంతులు కావాలని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు మండలంలోని బాలాయపల్లెలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని జబ్బులకు సంబంధించిన వైద్యులు వచ్చి రోగులను పరీక్షించి ఉచిత మందులు అందజేశారు, ఈసీజీ బీపీ షుగరు పరీక్షించారు ఎమ్మెల్యే సుధా రోగులను పరీక్షించారు అనంతరం మందులను అందజేశారు కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రజలకు వైద్యం అందించడం ప్రజలకు జరిగింది బాలాయపల్లె చుట్టుప్రక్కల గ్రామముల ప్రజలు క్యాంపులో మెడికల్ క్యాంపులో వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన వైద్యులతో వైద్య పరీక్షలు చేపించుకోవడం జరిగింది. కంటి జబ్బుల వారిని పరీక్షించి అవసరమైన వారికి కంటి అద్దాలు మందులు అందచేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులరెడ్డి లక్ష్మీనారాయణ స్పెషల్ అధికారి ఖాదర్ బాషా తొట్టి గారి పల్లి వైద్య అధికారులు జోత్స్న స్వర్ణలత వినయ్ కుమార్ ఎంఈఓ ప్రమీల వైయస్సార్ సిపి నాయకులు ఎక్స్ జెడ్పిటిసి రామసుబ్బారెడ్డి టెక్స్ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి రాజగోపాల్ రెడ్డి చిన్న సుబ్బారెడ్డి తదితదురు పాల్గొన్నారు.

## వేంపల్లె ఉపాధ్యాయులకు నలుగురు ఉపాధ్యాయులు



**వేంపల్లె, అక్టోబరు 05, ప్రభాతవార్త :**

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం కడప జిల్లా పరిషత్ సభా భవనంలో ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన సన్మానసభ నిర్వహించారు. వేంపల్లెకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. స్వామి వివేకానంద హైస్కూల్‌లో మ్యాథ్స్ అసిస్టెంట్ వడ్డమాని రామచంద్రారెడ్డి, ఉషాకిరణ్ హైస్కూల్‌లో పనిచేస్తున్న బోయిన నాగేశ్వరరావు, వికాస్ స్కూల్ ఉపాధ్యాయురాలు రఫియా, లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇక్బాల్‌లు అవార్డులు అందుకున్నారు. ఆయా ఉపాధ్యాయుల వెంట కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**– ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు**

**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, చిత్తూరు జిల్లా జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని సమాజంలో చిన్న పిల్లలకు క్రమశిక్షణతో పెంచి దేశానికి భావి పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. వారి సేవలను మరువరానివని పేర్కొన్నారు. 1982లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విద్యాశాఖామంత్రిగా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. అనంతరం 400 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, కడప జిల్లా డీఈవో రాఘవరెడ్డి, అన్నమయ్య డీఈవో పురుషోత్తం, మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడును కలిసిన మహబూబ్‌బాషా

**రాయచోటి, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడును మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నీల కంఠారావుపేట టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహబూబ్ బాషా గురువారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాయచోటి నియోజకవర్గంలో తెదేపా ఎలా ఉంది, వచ్చే ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలవాలని అచ్చన్నాయుడు సూచించారు. తెదేపా అధికారంలోకి వస్తే యువతకు భారీగా ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలియజేసినట్లు మహబూబ్ బాషా పేర్కొన్నారు. అలాగే జానాబ్ షరీఫ్ సాహెబ్‌ను కలిశారు.

## అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ కార్యకర్తలు

**– పరామర్శించిన ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**

**రామాపురం, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



మండలంలోని రాచపల్లి పంచాయతీ వడ్డేపల్లి, ఎగువ, ఉప్పరపల్లెలో అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తిరుపతి వెంకటసుబ్బన్న, టేకూరి రత్తయ్యలను గురువారం రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలకు తాము అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మదన్‌మోహన్, రామ్మోహన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో బయోమెట్రిక్ హాజరు వంద శాతం వేయించాలి

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం విధిధానాలకు అనుగుణంగా ప్రభుత్వం వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల హాజరు వంద శాతం ఉండాలని అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుసేన్ పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లెలోని బాలికల, బాలుర వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని విద్యార్థుల ఆరోగ్యం, చదువుల పట్ల శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం, చదువుల పట్ల శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వమించి ఆరోగ్యకరంగా ఉండేటట్లు చూడాలన్నారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ట్యూటర్లను ఏర్పాటు చేసి మంచి ఫలితాల కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓలు రమేష్‌బాబు, శ్రీనివాసులు, సావిత్రమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు స్వచ్ఛతను పాటించాలి

**ఎమ్మెల్యే కొరముట్ల**

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త**




సమాజంలోని ప్రతిఒక్కరు స్వచ్ఛతను పాటించి దేశ సమగ్రతకు పాటుపడాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం సాయంత్రం రైల్వేకోడూరు పట్టణంలో ఆర్ఎస్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఇఒ వరప్రసాద్, శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్ అలీ, సుధాకర్‌రాజు, నాయిని హరిక్రిష్ణారెడ్డి, రామక్రిష్ణ, గోపి, శ్రీరామ్‌వినోద్, కరిముల్లాతో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.


వార్త



ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్

విలేకర్లు కావలెను

తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా : బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, మొలకలచెరువు, చిట్వేలి

వైఎస్ఆర్ జిల్లా : ముద్దనూరు, యర్రగుంట్ల, మైలవరం, పెద్దముడియం, బద్వేల్ రూరల్, జమ్మలమడుగు రూరల్, వల్లూరు, చెన్నూరు

ఇంటర్వ్యూ తేది : 07-10-2023

మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు

వార్త కార్యాలయం, హౌసింగ్ హోర్డు కాలనీ, కడప.

సెల్ : 9848787289, 9491490468.